క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో చరణ్‌రెడ్డి

పరిగి: మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని బసవనపల్లిలో మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని టీడీపీకి చెందిన దాదాపు 30 కుటుంబాలు ఆపార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రతి ఒక్కరికీ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లికి చెందిన పలువురు టీడీపీని వీడి మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వచ్చిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొండయ్య, అశ్వర్థ, నరసింహమూర్తి, రామకృష్ణ, మూర్తి, గిరీష, మంగల రమేష్, బడిగి రామకృష్ణ, రామాంజి. గంగాధర్ తదితరులు ఉన్నారు.

కన్నడ భాషను కాపాడుకుందాం



ఎంఈఓ గంగప్పను సత్కరిస్తున్న పావగడ జపానందస్వామి

హిందూపురం టౌన్: పురాతనమైన, మధురమైన కన్నడ భాషను, కన్నడ లిపిని కాపాడుకుందామని పావగడ జపానందస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో 8వ కన్నడ సాహిత్య సమ్మేళనాన్ని మడకశిర ఉపాధ్యాయుడు శివన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కన్నత సాహితీ పరిషత్ అంజన్‌కుమార్, శ్రీనివాసశెట్టి, ఎంఈఓ గంగప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా జపానందస్వామి మాట్లాడుతూ తీయనైన కన్నడ భాష ఉనికి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కన్నడ సాహితీ పరిషత్ సభ్యులు తిప్పే స్వామి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో కృష్ణా జలాలు పారిస్తాం

- వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోకుల అశోక్‌కుమార్



మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో కృష్ణా జలాలను తప్పకుండా పారిస్తామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. చంద్రబాబు కుప్పం నుంచి గెలుస్తూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసినా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు అందించలేదన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు అందించి రైతులను ఆదుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే మడకశిరకు కృష్ణా జలాలు వస్తాయన్నారు. ఇప్పటికే బైపాస్ కెనాల్ నిర్మాణానికి రూ.214.85 కోట్లు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న దీపిక



భోజనం వడ్డిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: పట్టణంలోని 29వవార్డు ముక్కిడిపేటలో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హిందూపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని హాజరయ్యారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని దీపిక ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



రవిశంకర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గుడిబండ: మండల పరిధిలోని మోరుబాగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడి సేవలందిస్తూ పదవీ విరమణ పొందిన ఎం.రవిశంకర్‌ను ఆదివారం సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్ తిప్పేస్వామి, హెచ్ఎం ఎల్లప్ప, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాబును నమ్మితే ప్రజలకు కష్టాలే



8వ వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



సమావేశంలో పాల్గొన్న సోషల్ మీడియా ప్రతినిధులు

- మంచి చేస్తున్న జగనన్నకు అండగా నిలవండి
- ప్రచారంలో మంత్రి ఉషశ్రీచరణ్

పెనుకొండ: 'టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మి ఓటు వేస్తే ప్రజలకు తప్పవు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలి' అని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖామంత్రి , వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డులోని మారుతీనగర్, ఉప్పర్‌బాడ్ ప్రాంతాల్లో ఆదివారం కౌన్సిలర్ ఫర్జియాభాను, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఫరీద్ ఆధ్వర్యంలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి ప్రతి ఇంటా సంతోషం నింపారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా పేదలు, మహిళలు, ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని రూ. 1.75 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేశారన్నారు. చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దని, ఆయనను నమ్మితే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. గతంలో 600 హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, ఏజీపీ భాస్కరరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, సుధాకరరెడ్డి, భాస్కర్‌నాయక్, శేషాద్రి, రామాంజినేయులు, నాయకులు జయశంకరరెడ్డి, చందానాయక్, బోయబాబు, ఫరీద్, ఇర్షాద్, కిరణ్, యాసిన్, వెంకటేష్, సిక్బతుల్లా, నేమతుల్లా, మున్నీర్, ఖాజాపీర్, ఇస్మాయిల్‌సాబ్, రిటైర్డ్ ఎంపీడీఓ నారాయణస్వామి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి

పెనుకొండ: 'ఎల్లో మీడియా, టీడీపీ అభ్యర్థి సవితమ్మ వర్గీయులు చేస్తున్న అసత్య ప్రచారాలను సోషల్ మీడియా ప్రతినిధులు ఎండగట్టాలి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో దిమ్మదిరిగే పోస్టింగ్‌లు పెట్టాలి' అని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన సవితమ్మ కేవలం విషప్రచారంతో పేటీఎం బ్యాచ్‌ను సిద్ధం చేసుకుని తనతో పాటు పార్టీ, సీఎం జగనన్నపైన అసత్యాలను ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోతానన్న భయంతో ఇలాంటి ప్రచారాలు చేస్తోందన్నారు. ఇందుకు ఎల్లో మీడియా వంతు తాను చేయని తప్పులను చేసినట్లు చూపుతున్నారన్నారు. భూయజమానులు బెదిరించినట్లు, రొద్దంలో ఈత చెట్లు కొట్టేసిన ఘటన, మంగాపురంలో ఇద్దరు రైతులు భూమి విషయంలో ఇలా అన్నింటిలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటికి బెదిరేదిలేదని, న్యాయ పోరాటానికి సైతం సిద్ధమవుతానన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు 600 హామీలను ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేశారో వివరించాలన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న సవితమ్మ కుటుంబ సభ్యులనే నానా కష్టాలు పెడుతోందని, అక్రమాలకు పాల్పడి సీబీఐ కేసుల్లో ఇరుక్కుందన్నారు. అలాంటి వ్యక్తికి అధికారం ఇస్తే అన్ని విధాలుగా పెనుకొండను దోచుకోవడం ఖాయమన్నారు. జగనన్నను మరోసారి సీఎంగా చేసుకోవాలన్న లక్ష్యంతో సోషల్ మీడియా ప్రతినిధులు పనిచేయాలన్నారు.



టీడీపీ వర్గీయులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌సీపీలో చేరిక

రొద్దం: మండలంలోని కలిపి గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

సోమందేపల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన టీడీపీ యువజన విభాగం నాయకుడు సురేష్ ఆదివారం మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, సర్పంచ్ జిలాన్‌ఖాన్, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, సేవా దళ్ చైర్మన్ వేణు తదితరులకు పాల్గొన్నారు.

పెనుకొండలో ఉషశ్రీచరణ్ గెలవాలి



మంత్రి ఉషశ్రీచరణ్‌తో శైలజ

పెనుకొండ: నియోజకవర్గంలో మంచి మెజార్టీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ గెలవాలని టీడీపీ నాయకుడు, పెనుకొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పెద్దమ్మ కుమార్తె శైలజ ఆకాంక్షించారు. మారుతీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఆమె ఇంటికెళ్లారు. ఇందులో భాగంగానే మంత్రి ఉషశ్రీచరణ్... శైలజ బొకే అందించి సాదరంగా ఆహ్వానించారు. ఉషశ్రీచరణ్ మంచి మెజార్టీతో గెలుస్తుందని పేర్కొన్నారు.

చిలమత్తూరు టీడీపీలో ముసలం

చిలమత్తూరు: మండలంలో సొంత పార్టీ కార్యకర్తల నుంచే టీడీపీ నాయకులకు నిరసన సెగ తగులుతోంది. ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ సురేంద్ర మండలంలోని చేనేపల్లిలో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అయితే గ్రామంలో టీడీపీ కార్యకర్తలు ప్రచారాన్ని బహిష్కరించడం సంచలనంగా మారింది. నాయకులు ఒంటెత్తు పోకడలు, ఎప్పుడూ ఆదుకున్న పాపానపోలేదని ఆ పార్టీ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇందులో భాగంగానే గ్రామంలో కార్యకర్తలు ప్రచారానికి రాకుండా షాక్ ఇవ్వడంతో చిలమత్తూరు నుంచి కార్యకర్తలను పిలిపించుకొని ప్రచారం చేశారు.

వలంటీర్ల సేవలను అడ్డుకోవడం సరికాదు

మడకశిర: టీడీపీ అధినేత చంద్రబాబు తన మనుషుల ద్వారా ఈసీకి ఫిర్యాదు చేయించి నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్ల సేవలను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అవ్వా తాతల ఉసురు తగలడం ఖాయమన్నారు.

ఆశా కార్యకర్త మృతి

అమరాపురం: మండల పరిధిలోని చిట్నడకు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త సువర్ణమ్మ (47) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భర్త ఈరన్న ఐదేళ్ల క్రితం చనిపోయాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సువర్ణమ్మ భౌతికకాయం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి వైద్యుడు మనోహర్‌నాయక్, ఆశా వర్కర్లు నివాళులర్పించారు.

భక్తిశ్రద్ధలతో కైవరం తాతయ్య జయంతి

హిందూపురం: సద్గురు యోగి నారాయణ సేవా సమితి హిందూపురం ఆధ్వర్యంలో ఆదివారం కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో కైవరం తాతయ్య 298వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కై వారం తాత విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

మీ ఆడ బిడ్డగా ఆదరించండి



లేపాక్షి: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

- ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: 'మీ ఇంటి ఆడబిడ్డగా మీ కళ్ల ముందు ఉంటూ సేవలు అందించే అవకాశాన్ని అందించండి' అంటూ వైఎస్సార్‌సీపీ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి టీఎస్.దీపిక ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని పూలకుంట, మరువపల్లి గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధుమతిరెడ్డిలతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మ 'పురం' అభివృద్ధికి పాటు పడతామని, అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే బాలకృష్ణలా సినిమా డైలాగులతో అరచేతిలో వైకుంఠం చూపించబోమని, అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఎన్నికలు వస్తే గాని గుర్తుకురాని టీడీపీ నాయకుల మాటలను ఎవరూ నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హనుమంతరాయుడు, ఆదినారాయణరెడ్డి, నంజిరెడ్డి, అంజి, గంగాధర్, అశ్వర్థ, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని మానేపల్లి, ఎం.వెంకటాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దీపిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇళ్ల వద్దకు వచ్చి మోసపూరిత మాటలతో మభ్యపెడతారని వారి మాటలను నమ్మకుండా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు శ్రీకాంతరెడ్డి, కౌన్సిలర్ శివ, ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ, నాయకులు రఘునాథరెడ్డి, శంకరప్ప, నాగరాజు, సదాశివగౌడ్, వెంకటేశు, మంజునాథ, శీనప్ప, అశ్వత్తనారాయణశెట్టి, శ్రీరామప్ప, నారాయణప్ప, అశ్వత్తప్ప, గంగాధరప్ప, గోపి తదితరులు పాల్గొన్నారు.

కోడలి గెలుపు కోసం అత్త ప్రచారం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అత్త రత్నమ్మ

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్.దీపిక గెలుపు కోసం ఆమె అత్త రత్నమ్మ ప్రచారం చేస్తున్నారు. ఆదివారం పూలకుంట, మరువపల్లిలో ఇంటింటికీ వెళ్లి కోడల్ని ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు

- శాంతమ్మ, ఈర లక్కప్పలను గెలిపించాలి
- బెంగళూరులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానుల ఆత్మీయ సమ్మేళనంలో నేతలు

మడకశిర: వచ్చే ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని మడకశిర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు పోకల అశోక్ కుమార్, ప్రసాద్‌రెడ్డి, మడకశిర అసెంబ్లీ అభ్యర్థి ఈర లక్కప్ప పిలుపునిచ్చారు. ఆదివారం బెంగళూరులో నివాసం ఉండే మడకశిర నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని సిటీలోని నాగసంద్ర మెట్రోస్టేషన్ సమీపంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ... మడకశిర నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ అభిమానులు బెంగళూరులో వేలల్లో ఉన్నారని తెలిపారు. మే 13న పార్లమెంట్, అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మ, మడకశిర అసెంబ్లీ అభ్యర్థిగా ఈరలక్కప్ప పోటీ చేస్తున్నారని తెలిపారు. వీరిని గెలిపించడానికి బెంగళూరులోని కార్యకర్తలు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పోలింగ్ రోజు అందరూ వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. నియోజకవర్గంలోని బంధువులు, మిత్రులు, తెలిసిన వారికి చెప్పి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసే విధంగా చూసి మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప చాలా పేదవారని, అటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నెరవేర్చారని తెలిపారు. అయితే చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గుర్తించాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి ఈర లక్కప్ప, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కానుకగా అందించాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి నర్సేగౌడ, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, జీబీ శివకుమార్, రంగేగౌడ్ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, జెడ్పీటీసీలు అనంతరాజు, భూతరాజు, ఎంపీపీ కవిత, డైరెక్టర్లు దేవరాజు, గగన, నేత్రావతి, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, శ్రీనివాస్, యంజారేగౌడ్, బీసీ విభాగం కార్యదర్శి శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో దుకాణాల దగ్ధం

పావగడ: తాలూకాలోని అరసికెరె పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగళవాడలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదు అంగళ్లు దగ్ధమయ్యాయి. శనివారం అర్ధరాత్రి బస్టాండ్ పక్కన నాగరాజుకు చెందిన పెట్టి అంగడికి దుండగులు నిప్పుపెట్టారు. అందులోని గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న మరో నాలుగు దుకాణాలను మంటలు వ్యాపించాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. దాదాపు రూ.10 లక్షల ఆస్తినష్టం సంభవించిందని బాధితులు నాగరాజు, సణ్ణ తిమ్మప్ప, నరసింహమూర్తి , కరియమ్మ తదితరులు వాపోయారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాటిల్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పకు భారీ మెజార్టీ అందించడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మీనరసింహారెడ్డి ఇంట్లో మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తనయుడు జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

2న అసెస్మెంట్ క్యాంప్

హిందూపురం టౌన్: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ నెల 2న పట్టణంలోని భవిత కేంద్రంలో అసెస్మెంట్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ గంగప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆరేళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సున్న హిందూపురం, పెనుకొండ, రొద్దం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి, సోమందేపల్లి మండలాలకు చెందిన పిల్లలు హాజరై పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థులకు వీల్ చైర్స్, సీపీ చైర్సు, ట్రై సైకిల్, రోలేటర్ తదితర వాటిని ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు సం ఫోన్ నంబర్లు 8330971326 (లలిత), 9912375740(వలీబా) లను సంప్రదించాలన్నారు.

ఘనంగా ఈస్టర్




పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షిబృందం: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మరణాన్ని జయించిన దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. మనుషులందరిని పరిశుద్ధులను చేయడానికే ప్రాణాన్ని త్యాగం చేసిన క్రీస్తు తిరిగి మూడో రోజు లేచాడన్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ఆలపించిన ప్రత్యేక భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



మడకశిర: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



మడకశిర : ప్రసంగిస్తున్న పాస్టర్ షాలిమ్‌దాస్



అగళిలోని న్యూకోవినెంట్ చర్చిలో...



హిందూపురం: సీఎస్ఐ కాంపౌండ్ చర్చిలో ఈస్టర్ వేడుకకు హాజరైన భక్తులు



పెనుకొండ: ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఫొటోగ్రాఫర్ల కార్యవర్గం ఎన్నిక

చిలమత్తూరు: మండల ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా బాలాజీని ఎన్నుకున్నారు.